క్లుప్తంగా

ఇంద్రసేనారెడ్డిని కలిసిన కోదాడ బీజేపీ నాయకులు



ఇంద్రసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కోదాడ బీజేపీ నాయకులు

కోదాడఅర్బన్‌ : త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్‌ నాయకుడు నల్లు ఇంద్రసేనారెడ్డిని కోదాడ బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఇంద్రసేనారెడ్డి మరిన్ని పదవులు పొంది దేశసేవలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కోదాడ బీజేపీ సీనియర్‌ నాయకులు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, ఓర్సు వెలంగిరాజు, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నాగారం : క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్‌ఐ ఎర్ర సైదులుగౌడ్‌ అన్నారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని శుక్రవారం పస్తాల గ్రామంలో పస్తాల కబడ్డీ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, కోలాట క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేశగాని అంజయ్య, మల్యాల అశోక్‌, కడారి వీరస్వామి, కడారి వెంకన్న, నామాల మల్లయ్య, పల్సం సైదులు, కట్ల సోమయ్య, కట్ల అంజయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి

హుజూర్‌నగర్‌ : రైస్‌ మిల్లుల్లో ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని టీఎస్‌టీయూసీ నాయకులు శీతల రోషపతి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన రైస్‌ మిల్‌ డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. 12 గంటల పని విధానాన్ని అమలు చేసే మిల్లుల్లో పని బంద్‌ చేయడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలన్నారు. వెంకన్న, రామయ్య, రమేష్‌, లోకేష్‌, మన్సూర్‌, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్‌ కిట్లు అందజేత



లబ్ధిదారులకు న్యూట్రిషన్‌ కిట్లు అందజేస్తున్న వైద్యసిబ్బంది

మునగాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నాలుగు ఉప కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు జిల్లా వైద్యారోగ్య శాఖ నుంచి మంజూరైన 22 కిట్లను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌ పి.రవీందర్‌, ఏఎన్‌ఎం సుజాత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ




ఊరచెరువులో చేప పిల్లలు వదులుతున్న మత్స్యకారులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని వేపల సింగారంలో గల ఊర చెరువులో శుక్రవారం మత్స్య సొసైటీ సభ్యులు చేప పిల్లలు వదిలారు. కార్యక్రమంలో మత్స్య సొసైటీ చైర్మన్‌ తోకల కృష్ణ, రెక్కల శంభిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, సైదిరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, మత్స్యకారులు మల్లయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నీరా సెంటర్లు ఏర్పాటు చేయాలి

చిలుకూరు : గీత కార్మికులకు సమర్థవంతమైన చట్టం తీసుకురావాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య డిమాండ్‌ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గీత పనివారల సంఘం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ, జిల్లా, మండల, గ్రామాల్లో నీరా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు గీత వృత్తిదారులకు పెన్షన్‌ రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఫ్రెండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్‌ యూత్‌ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే అధిక ప్రాధాన్యం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌ : తన వ్యక్తిగత జీవితం కన్నా ప్రజా సంక్షేమానికే అధిక ప్రాధాన్యం ఇచ్చి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గాన్ని రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేశానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా మరోసారి గెలిచాక ఆరు నెలల్లో పేదలకు, నిర్వాసితులకు ఇళ్ల పంపిణీ చేస్తానని చెప్పారు. కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలతో బీఆర్‌ఎస్‌ పడవ నిండిపోయిందని, నిస్వార్థం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమం కోరే నాయకులే తనతో ప్రయాణం చేయలగలరని, కమిషన్లకు కక్కుర్తి పడి, పర్సంటేజీలు కోరే వారే వెళ్లిపోతారని పేర్కొన్నారు. క్లబ్బులు, బెల్లం, సారా అమ్మకాలను ప్రోత్సహించింది ఎవరో ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. సమావేశంలో ఎన్‌డీసీఎంఎస్‌ మాజీ చైర్మన్‌ జల్లేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్‌ నాయకుడు కేఎల్‌ఎన్‌ రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌ గౌడ్‌, ప్రదీప్‌ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

మఠంపల్లి : నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను మళ్లీ గెలిపిస్తాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మఠంపల్లి మండలంలోని పెదవీడులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు స్థానికంగా ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ విగ్రహం



హుజూర్‌నగర్‌ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీటీసీ వెంకటరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సైదులు, గురువారెడ్డి, తదితరులు ఉన్నారు.

అందరిపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి

నేరేడుచర్ల : అందరిపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నేరేడుచర్లలోని విజయదుర్గ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప గుడిలో ముఖ ద్వారా ప్రతిష్ఠ సందర్భంగా పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ చందమళ్ల జయబాబు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ నాగండ్ల శ్రీధర్‌, బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, అన్నదాత కొణతం కృష్ణారెడ్డి– సంధ్య దంపతులు, నాయకులు వల్లంశట్ల రమేష్‌బాబు, సైదులు, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గరిడేపల్లి : కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే

గరిడేపల్లి : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్‌ నగర్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారికి శుక్రవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామాలయం వద్ద కుంకుమ పూజలో పాల్గొన్నారు. మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గరిడేపల్లి : బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సర్వారం గ్రామంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి గ్రామీణ కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా వారితో కబడ్డీ ఆట ఆడారు. హుజూర్‌నగర్‌ మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ నాగిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాములు, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీకి కార్యకర్తలు కృషిచేయాలి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌

కోదాడ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో బీఆర్‌ఎస్‌ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్‌ కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు కోరారు. శుక్రవారం కోదాడలోని ఓ ఫంక్షన్‌ హాల్‌లో జరిగిన బీఆర్‌ఎస్‌ పార్టీ కోదాడ మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్‌ఎస్‌ హయాంలో కోదాడ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ మాట్లాడుతూ అప్పుడప్పుడు కోదాడకు వచ్చే నాయకుల మాటలు నమ్మవద్దని, ప్రజల మధ్య ఉండే తననే గెలిపించాలని కోరారు. కేవలం కోదాడలోనే కాదు జిల్లాలోనే బీఆర్‌ఎస్‌ పార్టీ భారీ మెజార్టీ సాధించేవిధంగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ చింత కవిత, నాయకులు కాసాని శ్రీనివాస్‌, శంకరశెట్టి కోటేశ్వరరావు, సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ కార్యకర్తలే మా బలగం

మోతె : రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ కార్యకర్తలే మా బలం, మా బలగం అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో బీఆర్‌ఎస్‌ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌

కేసీఆర్‌ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, సర్వారం సర్పంచ్‌ ఇందిరపురుషోత్తరావు, ఎంపీటీసీ మద్ది మధుసుదన్‌రెడ్డి, ఏలూరి వెంకటేశ్వరరావు ఉపేంద్ర శ్రీనివాస్‌, సతీష్‌బాబు, నర్సింహారావు, కండక్టర్‌ వెంకన్న, వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

భిక్షం మృతి బాధాకరం

అనంతగిరి : బీఆర్‌ఎస్‌ నాయకుడు గుగులోతు భిక్షంనాయక్‌ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. శుక్రవారం మండలంలోని యసంతాపురంలో భిక్షం మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : గత ఐదు సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గంలో సాగుతున్న అరాచక పాలనను అంతమొందించడానికి ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పని చేద్దామని కాంగ్రెస్‌ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురంనకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేకపోతుల సత్యనారాయణ, బషీర్‌, రామారావు, సైదిబాబు, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

మునగాల : మండలంలోని మాధవరంలో శుక్రవారం కాంగ్రెస్‌ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ పార్టీకి చెందిన 50 మంది కాంగ్రెస్‌ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్‌ బషీర్‌, షేక్‌ బొజ్జా, హుస్సేన్‌, దస్తగిరి, యాకూబ్‌ పాషా, గౌస్‌, చాంద్‌పాషా, సైదా(సుతారి) ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు ఎలక శ్రీలతారెడ్డి, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకుడు హరిబాబు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్‌ మేనిఫెస్టో

అనంతగిరి : తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సిద్ధం చేసినట్లు కాంగ్రెస్‌ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలారం, పాలారంతండా, చనుపల్లి, రంగయ్యగూడెం, త్రిపురవరం, యసంతాపురం, వాయిలసింగారం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్‌ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే



కోదాడ : పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న పద్మావతి



అనంతగిరి : వాయిలసింగారంలో ఎంపీపీ వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న పద్మావతిరెడ్డి

మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దన్నారు. త్రిపురవరంలో బీఆర్‌ఎస్‌ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

బీఆర్‌ఎస్‌ ఎంపీపీతో పద్మావతిరెడ్డి భేటీ

ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మావతిరెడ్డి వాయిలసింగారంలో బీఆర్‌ఎస్‌ పార్టీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో అల్పాహారం తిన్నారు. వెంకటేశ్వరరావును కాంగ్రెస్‌ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈమేరకు ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు సానుకూల భావాన్ని వ్యక్తపరిచారు. త్వరలో బీఆర్‌ఎస్‌ పార్టీని వీడి కాంగ్రెస్‌ పార్టీలోకి చేరనున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాల్‌రెడ్డి, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, బాణోతు బాబునాయక్‌, గుర్రం వెంకటరెడ్డి, పార సీతయ్య, షమ్మిభాయ్‌, జ్ఞానేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సువిధ పోర్టల్‌ ద్వారా అనుమతులు పొందవచ్చు

● ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌ : ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు సువిధ పోర్టల్‌ ద్వారా వివిధ రకాలైన అనుమతులు తీసుకోవచ్చని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీటింగ్‌లు, ర్యాలీలు, ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ ఆఫీస్‌, లౌడ్‌ స్పీకర్లు, హెలిప్యాడ్‌, హెలికాప్టర్‌ తదితర అనుమతులను రిటర్నింగ్‌ అధికారి కార్యాలయం నుంచి పొందవచ్చని తెలిపారు. అనుమతుల కోసం కనీసం 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని. అంతకంటే తక్కువ సమయం ఉంటే అనుమతులు రావని తెలిపారు. ఒకసారి అనుమతి ఇచ్చిన తర్వాత అది 72 గంటల వరకు అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా కనకదుర్గమ్మ జాతర



ప్రభ బండ్లతో ప్రదర్శనగా ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవెంకటకనకదుర్గ దేవాలయంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ వర్గాల ప్రజలు ప్రభబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం గ్రామప్రజలు వనభోజనాలకు వెళ్లారు. జాతర సందర్భంగా గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి

నడిగూడెం : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓర్సు వేలంగిరాజు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్‌, నాయకులు కొండయ్య, పరబ్రహ్మాచారి, లతీఫ్‌, మేకల నాగరాజు, బండారు శోభారాణి, మాతంగి మాధవరావు, దాసరి నాగార్జున, శంకర్‌ పాల్గొన్నారు.



నడిగూడెంలో బీజేపీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అనంతగిరి : అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అనంతగిరి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్‌ఐ అనీల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారులో గల పాలేరు వాగులో అనుమతులు లేకుండా ఇసుక లోడ్‌ చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీస్‌ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఇద్దరు ట్రాక్టర్‌ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న కొండ కోటయ్య

హుజూర్‌నగర్‌ : కల్లుగీత పని వారల సంఘం ద్వారా గీత కార్మికుల సమస్యలను చాలావరకు పరిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొండ కోటయ్య అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆ సంఘ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సీనియర్‌ నాయకుడు సోమగాని కృష్ణ సంఘం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు పాలకూరి బాబు, కొప్పోజు సూర్యనారాయణ, జడ శ్రీనివాస్‌, దొంతగాని సత్యనారాయణ, మల్లయ్య, సత్యనారాయణ, నర్సింహ, పాపులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

సూర్యాపేట రూరల్‌ : బీఆర్‌ఎస్‌ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ నిరంతరం పేదల పక్షాన నిలబడే ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం కేసారం, కుసుమవారిగూడెం, రాయినిగూడెం, టేకుమట్ల, ఎండ్లపల్లి, హనుమతండా, రామారం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు వెన్న చంద్రారెడ్డి, జ్యోతుల యుగేందర్‌, గుడిసే వెంకన్న, శ్రీను, లింగయ్య, గోవిందమ్మ, వెంకన్న, ఎల్లయ్య, శివాజీ, రమేష్‌, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో టీటీడీ బోర్డు డైరెక్టర్‌

హుజూర్‌నగర్‌ : తిరుమలలో జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో హుజూర్‌నగర్‌ బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు డైరెక్టర్‌ సాముల రాంరెడ్డి దంపతులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని శాలువాలతో సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భారతీ సిమెంట్‌ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



భారతి సిమెంట్స్‌ డైరెక్టర్లతో టీటీడీ బోర్డు డైరెక్టర్‌ రాంరెడ్డి

అధికారులు విధిగా హాజరుకావాలి

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు విధిగా హాజరై మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కె.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండల ప్రజాపరిషత్‌ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రాక, ఇతర రవాణ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అన్ని గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. సమావేశంలో వైస్‌ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ జె.శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ జగదీష్‌, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరెడ్డి

ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దు

పాలకవీడు : రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మి మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయాధికారి బి.రాజు సూచించారు. శుక్రవారం మండలంలోని జాన్‌పహాడ్‌ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయ, ఐకేపీ శాఖల అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం క్వింటాకు ఏ గ్రేడ్‌ రకానికి రూ.2,203, కామన్‌ రకానికి రూ.2,183 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.శంకర్‌, ఎంపీడీఓ వెంకటచారి, ఏఈఓలు, ఐకేపీ, సీసీ సిబ్బంది పాల్గొన్నారు.



పాలకవీడు : జాన్‌పహాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని సింగారం రోడ్డులో శుక్రవారం హుజూర్‌నగర్‌ పీఏసీఎస్‌ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ నరేందర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కనదుర్గమ్మకు బోనాలు



జాతరలో పాల్గొన్న గ్రామస్తులు

మునగాల : మండలంలోని తాడువాయిలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ప్రభబండ్ల ప్రదర్శనతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సర్పంచ్‌ లొడంగి సంజీవ, మాజీ జెడ్పీటీసీ కోల ఉపేందర్‌, గ్రామపెద్దలు గోపిని రామిరెడ్డి, కోల ఆంజనేయులు, దేశగాని యాదగిరి, వంశీ, జిల్లేపల్లి శోభన్‌, గోపి, అలీ, మన్మథుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ గెలవాలని పూజలు

మునగాల : రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ ఘన విజయం సాధించి కేసీఆర్‌ మరోమారు సీఎం పదవి చేపట్టాలని, బొల్లం మల్లయ్యయాదవ్‌ రెండవసారి కోదాడ ఎమ్మెల్యేగా గెలుపొందాలని బరాఖత్‌గూడెకు చెందిన బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్‌ పాషా ఆధ్వర్యంలో ముస్లింలు, బీఆర్‌ఎస్‌వీ నాయకులు శుక్రవారం జాన్‌పహాడ్‌ దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ, నాని, మునగాల మండల అధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్‌, మహ్మద్‌ అసీఫ్‌, నాయకులు మణికంఠ, సతీష్‌, వెంకటేష్‌, నవీన్‌, సాయి పాల్గొన్నారు.



జాన్‌పహాడ్‌ దర్గా వద్ద పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కోదాడఅర్బన్‌ : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత శుక్రవారం సరస్వతీ దేవిగా పూజలు అందుకున్నారు. పట్టణంలోని వాసవీభవన్‌లో మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని నాగుబండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి బొల్లం ఇందిరయాదవ్‌ ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి పూజలు చేశారు. 14వ వార్డులో నిత్యఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు, ట్రస్ట్‌ సభ్యులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా అమ్మవారు

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో, 4వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం సరస్వతీ దేవిగా పూజలు అందుకున్నారు

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రత్నవరంలో అన్నదానం

రత్నవరంలో న్యూ ఫ్రెండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో రామిని క్రిష్టాఫర్‌రెడ్డి, మంజులరెడ్డి ఆర్థిక సహకారంతో అమ్మవారి మండపం వద్ద అన్నదానం చేశారు.

ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

అనంతగిరి : దేవీ శరనవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బీవీఆర్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ బుర్ర పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వాయిలసింగారంలో గల ముదిరాజ్‌ కాలనీలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ చుండూరి వెంటేశ్వరరావు, వేణు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

మఠంపల్లి : మఠంపల్లిలోని కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని మహా సరస్వతి దేవి అలంకరణలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం, లలితాసహస్రనామయుక్తంగా కుంకుమ పూజలు, షోడసోపచార ప్రత్యేక అర్చనలు చేశారు. అర్చకులు సోమయాజుల సూర్య



కోదాడఅర్బన్‌ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఇందిరయాదవ్‌

నారాయణమూర్తిశాస్త్రి, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోతె : మండలంలోని రాఘవాపురంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. దుచ్చర్ల మల్లయ్య, బయ్య గంగరాజు, పి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్‌ : మండలంలోని రామలక్ష్మీపురంలో శుక్రవారం సరస్వతి దేవి ఆలంకరణలో అమ్మవారు పూజలు అందుకున్నారు. మాజీ సర్పంచ్‌ కొప్పుల శ్రీనివాసరెడ్డి, శాగంరెడ్డి కృష్ణారెడ్డి, అన్నెం మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, కోటిరెడ్డి, చిన్నవెంకట్‌రెడ్డి, సావిత్రమ్మ ఉన్నారు.

ఘనంగా కుంకుమార్చన

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కనకదు



హుజూర్‌నగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

ర్గమ్మ శుక్రవారం మహిషాశురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు నర్సింగ్‌ ఎర్రయ్య, గుండు వీరబాబు, సైదులు, రమేష్‌, నాగమ్మ, అంజమ్మ, సునిత, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని భవానీ నగర్‌లో శుక్రవారం అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని విజయదుర్గ ఆలయం, శివాలయాల్లో ఆరవ రోజు శుక్రవారం అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి పూజించారు. విద్యార్థులు, భక్తులు తదితరులు ఉన్నారు.



అనంతగిరి : వాయిలసింగారంలో పూజలు చేస్తున్న బీవీఆర్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ పుల్లారెడ్డి



నడిగూడెం : రత్నవరంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు